# తండ్రులకు దేవుని వాక్యం

## (6:4)

1800ల్లో, అనేకులు తమ కుటుంబాలను విడిచిపెట్టి పశ్చిమమునున్న అమెరికా సరిహద్దులో తమ హక్కును స్థాపించుకొనడానికి పయనించారు. త్రోవతీసిన ఆ కుటుంబాలు తరచుగా పెద్ద బండ్లలో కలిసి పయనించారు. ఆ వేగన్ ట్రెయిన్‌లోని ప్రాముఖ్యమైన వ్యక్తి వేగుచూచువాడైయుంటాడు. ఆ పెద్ద బండ్ల వరుసకు ముందుగా అతడు వెళ్లేవాడు – పరిస్థితిని సమీక్షించడానికి ఒక రోజుగాని, అంతకంటె ముందుగాని అతడు అక్కడికి చేరేవాడు. అతడు – ఇండియన్స్ కొరకు కనిపెట్టేవాడు అతడు నీటి గుంటలకొరకు, నదులను దాటే మంచి చోట్లకొరకు చూచేవాడు. భయపెట్టే వాతావరణపు గురుతులకొరకు ఆకాశాన్ని అతడు పరిశీలించేవాడు. అపాయాలు ఏ మూలనుండి వచ్చే వీలుందో అతడు వేగుచూడాలి, శత్రువులను కనిపెట్టియుండాలి, బండ్ల వరుస వచ్చేదానికి అతి క్షేమకరమైన మార్గాన్ని అతడు చూడాలి.[1]

ఆనాటి ఆ పెద్ద బండ్ల వరుసకు వేగు చూచినవారు ఎలాగో, కుటుంబానికి తండ్రులు అలాటివారైయుంటారు. తండ్రిగా, జీవితమనే యాత్రలో నీవు నీ కుటుంబాన్ని తోడుకొని వెళ్లుతున్నావు. నీ భార్యను నడిపిస్తూ, తమ జీవితాలను నడిపించుకొనడంలో బిడ్డలను సిద్ధపరచుతూ ఉంటావు. నీ పనిలో కుటుంబమంతటిని దేవుని దిశగా – తండ్రి, తల్లి, పిల్లలు నిలిపి నడిపించడంతో కూడినదైయుంది. (దేవుని దిశగా కాకుండ నడిపించడం కుటుంబాన్ని నడిపించడమే కాదని చెప్పక తప్పదు.)

పెద్ద బండి దారిలో నీ కుటుంబం వెళ్లుతున్నట్టు చిత్రించుకో. అపాయకరమైన ప్రాంతంగుండా నీవు వెళ్లవలసియుంది. శత్రువులు నీ చుట్టు ఉన్నారు, నీ మీద పడడానికి వారు సిద్ధంగా ఉన్నారు. వాతావరణం కఠోరంగా ఉంది. ప్రతి ఒంక తిరుగుడులో ఎదురు చూడని భయాలు తటస్థిస్తున్నాయి. తమను క్షేమంగా తోడుకొని వెళ్లడానికి నీ కుటుంబం నీమీద ఆధారపడియుంది. వేగుచూడ వెళ్లేవాడిగా వారు నిన్ను చూస్తారు. వెళ్లే మార్గంలో నీ తీర్మానాల మీద వారు ఆధారపడతారు, నీవు తీర్మానించిన దిశగా వారు నీ వెంట వస్తారు. అన్ని రకాలైన అపాయాలను నీవే చూడాలని వారు నిన్ను ఎంచుతారు.

కుటుంబంలో తండ్రి యొక్క నాయకత్వాన్ని గూర్చి 6:4లో పౌలు మాట్లాడుతున్నాడు: "తండ్రులారా, మీ పిల్లలకు కోపము రేపక ప్రభువు యొక్క శిక్షలోను బోధలోను వారిని పెంచుడి." ఈ లేఖన భాగంలో ప్రధానమైన సత్యమిది: దైవభక్తితో కూడిన నడిపింపును తండ్రులు తమ యిండ్లలో యివ్వవలసిందిగా దేవుడు పిలుపునిచ్చాడు.

నీవు ప్రైవేటు వ్యాపారంలో పని చేస్తావో లేదా ప్రభుత్వ ఉద్యోగమే చేస్తావో! నీవు స్వయం వృత్తిలో కూడా ఉండవచ్చు. నీ కుటుంబానికి నెత్తిమీద కప్పు, తినడానికి తిండిని సంపాదించడానికి నీవు ఏ పని చేస్తావో, కాని అది నీ ప్రధానమైన పని కాదు! ప్రతినెల నీవు ఏమి ఖర్చులు చేస్తావు అనేది నీకు దేవుడు యిచ్చిన లేక నియమించిన ప్రధానమైన కార్యం కాదు. దేవుడు వారికొరకు సిద్ధపరచిన నిత్య గమ్యానికి క్షేమంగా చేరుకొనడంలో మహా అపాయకరమైన ప్రాంతంలోగుండా వారిని నడిపించాలని దేవుడు ఎదురు చూస్తున్నాడు. ఈ పనిని జరిగించడానికి దేవుని వాక్యం ఏలాటి అంతర్ దృష్టిని యిస్తుంది? 4వ వచనంలో, పౌలు అటు అనుకూలమైన యిటు ప్రతికూలమైన ఉపదేశాలను తండ్రులకిస్తున్నాడు.

## మీ పిల్లలకు కోపము రేపవద్దు

"తండ్రులారా, మీ పిల్లలకు కోపము రేపక..." అని పౌలు అంటున్నాడు (6:4ఎ). "కోపము రేపక" అనేదానికి (గ్రీకు.: *parorgizomai*) అంటే "కోపానికి రేపడం, ఉద్రేకం పుట్టించడం, కోపము, దుఃఖపరచడం" అని అర్థం. దురభిప్రాయంతో కత్తి దూసే మేరకు పిల్లలకు కోపం పుట్టించడంతో యిది కూడియుంది. అట్టిది సంభవించినప్పుడు, వారు మన మాట వినరు. మన నాయకత్వాన్ని వెంబడించకుండ ఆగిపోతారు. తమకొరకు దేవుడు నియమించిన నాయకత్వాన్ని వెంబడించకపోవడంతో తొందరలు కలుగుతాయి. దురభిప్రాయానికి పిల్లలు వచ్చి చేరుకునేవరకు మన పిల్లలను విసిగించేలా మనం మన హద్దులను దాటివచ్చే మార్గాలేవి?

1. **అతి భద్రత**. మనం పిల్లలను ఊపిరి తిరగకుండ చేయవచ్చు. వారు తమ సొంత సాహస కార్యాలను చేయకుండ అడ్డగించడం లేదా ఎన్నడే పరిశోధన జరుపకుండ ఆటంకపరచడంవలన మనం దీన్ని చేస్తాం. వారి స్వతంత్రానికి అడ్డుకట్టవేసి, స్వాతంత్ర్యాన్ని ఎలా సద్వినియోగం చేసికోవాలో తెలియనీయకుండ వారిని హద్దులో నిలబెట్టవచ్చు.

2. **పక్షపాతం చూపడం**. కుటుంబంలోని వేర్వేరు పిల్లలు వేర్వేరైన శ్రద్ధ, అక్కర, అనేవి హెచ్చు తగ్గులుగా కనుపరచడం సమస్యయై కూర్చుంటుంది. యోసేపు, అతని తండ్రి అతని సహోదరులను గూర్చిన కథను చదువు. పక్షపాతం చూపించడంవలన వారి మధ్య ఏర్పడిన సమస్యను గమనించు.

3. **నిరాశపరచడం**. "నీవు దేనికి పనికిరావు" లేక "నీవు ఏదీ మంచిగా లేక చక్కగా చేయలేవు" అని తండ్రినుండి బిడ్డ ఎప్పుడూ వినకూడదు.

4. **ప్రతివారిని ఒకే కొలతతో కొలవడం**. ప్రతి బిడ్డయు ఒక్కటేయన్నట్టు తండ్రులు బిడ్డలను కొలువరాదు. మన మనస్సులో ఉన్న నమూనాకు వారిని పిండ ప్రయత్నించ కూడదు. తమ ఏకైకత్వాన్ని వ్యక్తపరచగల స్వాతంత్ర్యాన్ని ప్రతి బిడ్డకు యివ్వవలసిందే.

5. **నిర్లక్ష్యపెట్టు**. తాను వ్రాసినప్పుడు రాబర్ట్ కూల్స్ సరిగ్గా గురి చూపుమీదనే ఉన్నాడు,

అమెరికాలో ఉన్న పిల్లలకు నైతిక ఉద్దేశం బహుగా అవసరమయ్యిందని నా ఉద్దేశం. తల్లిదండ్రులు తమ పిల్లలను సరియైన కాలేజీలకు పంపాలని, శ్రేష్ఠమైన దుస్తులు కొనాలని, గౌరవపదమైన పరిసరాల్లో జీవించే అవకాశాలు కల్పించాలని, శ్రేష్ఠమైన ఆటవస్తువులు యివ్వాలని, వారి సెలవు దినాల్లో మంచి విహారయాత్రలకు పంపించాలనే వాటిని తల్లిదండ్రులు అక్కర కలిగియుంటారు. ఈ రోజుల్లో తల్లిదండ్రులు బహుగా ప్రయాసపడతారు, మరియు తమ పిల్లలకు కావాలని అనుకున్నవాటిని సంపాదించకయే ప్రాముఖ్యమైనట్టు వాటికొరకు ప్రయాసపడతారు. అయినా ఎక్కువ ప్రాముఖ్యమైన సంగతులు జరుగనట్లు వారు అధికంగా భావిస్తారు. అయినా చాలా మంచి సంగతులు నేడు జరగడం లేదు. వారు తమ పిల్లలతో ఎక్కువ కాలం గడపడం లేదు. కనీస కాలంగూడా గడపడం లేదు.[2]

6. క్రూరత్వం. తమ పిల్లలతో క్రూరంగా ఉండే హక్కు తండ్రులకు లేదు. లేక తమ సొంత కోపాన్ని, దుఃఖాన్ని, లేక విసుగును తమ పిల్లలమీద తీర్చుకోకూడదు. ఎక్కువ తిట్టుబోతులందరు ఒకప్పుడు భయంకరంగా తిట్లు తిన్నవారే. అయితే క్రైస్తవ తండ్రులు అలాటి సంభవాలు తిరిగి సంభవింపకుండ చూడాలి.

సరళమైన ప్రవర్తన యొక్క పరీక్షలో తప్పిపోయి తమ పిల్లలను కోపానికి రేపే స్థితిలోనికి దిగజారకుండునట్లు దేవుడు తండ్రులకు పిలుపునిచ్చాడు. "మీరు న్యాయంగా ఉండలేదని" కొన్నిసార్లు నా పిల్లలు నాకు చెప్తుతూ ఉంటారు. నేను న్యాయంగా ఉండలేదనడంలో వారు కొన్నిసార్లు రైటే; నానుండియు, ప్రతి తండ్రినుండియు దేవుడు ఎక్కువగా ఎదురుచూస్తాడు.

## నీ పిల్లలను తప్పక నడిపించు

మూడు కాళ్ల పీటను గూర్చి కొంచెంసేపు ఆలోచించు. అది నిలవాలంటే దానికున్న మూడు కాళ్లు అవసరమైయుంటాయి. వాటిలో ఒకదాన్ని తొలిగించితే, అది నిలువదు. నీ పిల్లలను నడిపించడంలో పౌలు మూడు సంగతులను ప్రస్తావించాడు. తండ్రి యొక్క నాయకత్వం విజయవంతంగా ఉండాలంటే ఈ మూడును అవసరమైయుంటాయి.

1. మృదుత్వము. "వారిని పెంచుడి" అనే ప్రయోగంలో ఈ భావం గోచరిస్తుంది. (గ్రీకు: *ektrepho*). అక్షరార్థంగా, దీని అర్థం "పెద్దదగునట్లు పెంచు, పోషించు, పెంచు, పైకి లేవనెత్తు, మృదువైన భద్రతతో పోషించు లేక అవసరతలు తీర్చు." భక్తిగల తండ్రులు మృదువుగా ఉంటారు. "దయ అనే పొరలతో, సున్నితమైన వార్నిష్ మెరుగులవలె బంధాలు నిర్మించబడతాయి" అని ఆలెన్ లోయ్ మెక్‌గిన్నిస్ అన్నాడు.[3]

తండ్రులారా, మీ పిల్లలను నడిపించడానికి, మీరు దయలోను మృదుత్వంలోను ఎదిగినవారైయుండాలి. మృదుత్వాన్ని మనం ఎలా పెంచుకోగలం?

(1) మీ పిల్లలు మాట్లాడేటప్పుడు, ఆలకించి, వారి మనోభావాలను మీరు లక్ష్యపెట్టుతున్నట్టు వారికి తెలియనివ్వండి.

(2) వారి విషయంలో తప్పు నీవలన ఎప్పుడైన జరిగినా, లేక నీవు వారియెడల అధిక కాఠిన్యాన్ని ప్రదర్శించినా, నీ తప్పును ఒప్పుకోగలిగినంత పెద్దవాడవైయుండు.

(3) అంటుకోగలిగినంత సమీపంగా ఉండు – కౌగిలింతలతో ఉదారబుద్ధి కలిగియుండు.

(4) పిల్లలను స్థిరపరచు, వారి ప్రయాసల్లో వారిని ప్రోత్సహించు.

(5) ప్రతి బిడ్డను నీవు ఎలా ట్రీట్ చేస్తున్నావో – నీ భార్య చెప్పే మాటలను ఆలకించు.[4]

దయగల నాయకులుగా ఉండాలని దేవుడు మనకు పిలుపునిస్తున్నాడు, అంటే మగవాడి లక్షణాలు లేనివాడని దాని అర్థం కాదు. తమ పిల్లలపట్ల మృదువుగా ఉన్నప్పుడు తమను దేవుడు ఎట్టివారైయుండాలని ఉద్దేశించాడో వారు అట్టివారుగానే ఉండాలి.

2. **క్రమశిక్షణ.** తండ్రులు తమ పిల్లలను "శిక్షణ"లో పెంచవలసినవారై యుంటారు. ప్రభువు యొక్క "శిక్ష" (గ్రీకు: *paideia*) లేక "శిక్షణ" తర్ఫీదులో పెంచాలి. "నియమ నిబంధనలతోను, బహుమానాలు – అవసరమైనప్పుడు శిక్షలు అనేవాటితో తర్ఫీదు నివ్వాలని" అది సూచిస్తుంది.[5] "నేనితనిని శిక్షించి విడుదల చేయుదునని" ప్రభువైన యేసును గూర్చి పిలాతు అన్న మాటలలో లూకా ఈ పదాన్ని రికార్డు చేశాడు (లూకా 23:16). హెబ్రీ. 12:11లో మనం యిలా చదువుతాం: "మరియు ప్రస్తుతమందు సమస్తశిక్షయు దుఃఖకరముగా కనబడునేగాని సంతోషకరముగా కనబడదు. అయినను దానియందు అభ్యాసము కలిగినవారికి అది నీతియను సమాధానకరమైన ఫలితమిచ్చును."

క్రమశిక్షణను చిత్తానికి రూపుదిద్దకుండా జేమ్స్ డాబ్‌సన్ అభివర్ణించాడు. ఇలా చేయడానికి అతడిచ్చిన సలహాల్లో కొన్ని ఈ క్రింది విధంగా యివ్వబడ్డాయి:[6]

(1) వాటిని అమలుపరచక ముందు వాటి ఎల్లలను లేక సరిహద్దులను నిర్వచించుము. దాని విషయమై అతడు బాధ్యుడుగా ఎంచక ముందు ఏది అంగీకరించ బడుతుందో ఏది అంగీకరించబడదో పిల్లవాడు ఎరిగియుండాలి.

(2) తిరస్కారంతో ఎదిరించినప్పుడు, స్థిరమైన నమ్మికతో బదులిమ్ము. ఇష్టాల పోరాటం ఎదురైనప్పుడు, తండ్రి స్థిరమైన నిర్ణయంతోను కడపటి ముగిసిన తీర్మానంతోను ధైర్యంతోను లేక నమ్మికతోను జయింపవలసియుంటాడు.

(3) బుద్ధిపూర్వకమైన తిరస్కారానికిని పసితనపు బాధ్యతా రాహిత్యానికిని మధ్యగల వ్యత్యాసాన్ని చూపించాలి. బుద్ధిపూర్వకమైన తిరస్కారంకాని దానికి బిడ్డను కొట్టకూడదు. చెత్త తీసికొని వెళ్లి పడవేయడం మరచిపోయినందుకు వానిని కొట్టకూడదు. బుద్ధిపూర్వకమైన తిరస్కారమైతే అది వేరే విషయం. అది నేరుగానే దిద్దబడాలి.

(4) ఎదురుపడిన తరువాత ఉపదేశించి – తిరుగ అభయమిమ్ము.

(5) అసాధ్యమైనవాటిని కోరడం మానివేయి. ఆ సమయం బిడ్డ చేయలేనిదానికి వానిని ఎన్నడు శిక్షింపవద్దు.

(6) ప్రేమ నీకు మార్గదర్శిగా ఉండనిమ్ము.

మూడు కాళ్ల పీటలో (ముక్కాలు పీటకి) మృదుత్వము – క్రమశిక్షణ అనేవి తండ్రులకు రెండు కాళ్లుగా ఉన్నాయి. దీనితో అవసరమైన మూడవ కాలు దగ్గరకు యిది మనలను తెస్తుంది.

3. **ఉపదేశం.** బోధ లేక "ఉపదేశం" అనేది గ్రీకులో (గ్రీకు: *nouthesia*) "మనస్సు

ఎదుట ఉంచుట" అనేది దాని అక్షరార్థం. మాటలతో ఉపదేశించడం లేక మాటలతో హెచ్చరించడాన్ని అది సూచిస్తుంది. ప్రధానయాజకుడైన ఏలీ తన కుమారులకు దీన్ని చేయడంలో తప్పిపోయాడు. అప్పుడు ఏమి సంభవించిందో చూడు:

> అంతట యెహోవా సమూయేలుతో ఈలాగు సెలవిచ్చెను – ఇశ్రాయేలులో నేనొక కార్యము చేయబోవుచున్నాను; దానిని వినువారందరి చెవులు గింగురుమనును. ఆ దినమున ఏలీయొక్క యింటివారినిగురించి నేను చెప్పినదంతయు వారిమీదికి రప్పింతును. దాని చేయ మొదలుపెట్టి దాని ముగింతును. తన కుమారులు తమ్మును తాము శాపగ్రస్తులగా చేసికొనుచున్నారని తానెరిగియు వారిని అడ్డగించలేదు గనుక అతని యింటికి నిత్యమైన శిక్ష విధింతునని నేను అతనికి తెలియజేయుచున్నాను (1 సమూ. 3:11–13).

"అడ్డగింపలేదు" అనే 13వ వచనంలోని పదం సెప్టూజెంటులో – 6:4లోని "ఉపదేశం" అనేదానికి మూల పదంగా ఉంది. దేవుని సేవించడంలో ఏలీ తన జీవితాన్ని గడిపాడు. ఇశ్రాయేలు ఆరాధనను అతడు నడిపించాడు. తన పిల్లలను ఎదుర్కోవలసి వచ్చినప్పుడు అతడు వారిని ఎదుర్కొనలేదు. కొన్నిసార్లు తండ్రులు తమ పిల్లలపట్ల మొండిగా ఉండవలసియుంటుంది. సరియైన తండ్రి పెంపకానికి కపటం లేకుండ మాట్లాడే ఉపదేశం అవసరమైయుంటుంది.

## ముగింపు

అపాయాల్లో, పోరాటాల్లో, జీవితపు సవాలులలో గుండా తన కుటుంబాన్ని నడిపించే బాధ్యతను దేవుడు ప్రతి తండ్రికి అప్పగించాడు. నీ పిల్లలను తిరస్కారానికి రేపకుండునట్లు నడిపించడానికి ప్రయత్నించు. నిశ్చయమైన మూడింటితో – అంటే: మృదుత్వము, తర్ఫీదు, మరియు ఉపదేశముతో నీ పిల్లలను నడిపించుము.

---

సూచనలు

[1]Stu Weber, *Tender Warrior: God's Intention for a Man* (Sisters, Oreg.: Multnomah Books, 1993), 21-26. [2]Robert Coles, "Reflections," *Christianity Today* (16 June 1989), 45, quoted in Steve Farrar, *Point Man: How a Man Can Lead a Family* (Portland, Oreg.: Multnomah Press, 1990), 209. [3]Allan Loy McGinnis, quoted in Farrar, 211-12. [4]Ibid., 213-16. [5]Ibid., 215-16. [6]An excellent resource for exploring the scope of discipline is James Dobson, *Dare to Discipline* (Wheaton, Ill.: Tyndale House Publishers, 1970), 15-62.